క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

మిర్యాలగూడ : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించి రహదారి భద్రతకు తమవంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌లు అన్నారు. ఎంవీఐ వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో నిర్వహించిన రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు యూనిఫాంలను ఉచితంగా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డాక్టర్‌వాణి, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ హరిబాబు, ఆర్టీసీ డీఎం రామ్మోహన్‌రెడ్డి, జిల్లాలోని ఎంవీఐలు లావణ్య, కొండయ్య, చంద్రశేఖర్, మల్లిఖార్జున్‌రెడ్డి, ఏఎంవీఐ టలు కిరణ్, సోనిప్రియా, టూటౌన్ సీఐ నాగార్జున, రూరల్ సీఐ వీరబాబు ఉన్నారు.

ఇన్నోవేటర్ అవార్డు గ్రహీతకు సన్మానం

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోట నవీన్‌కుమార్ వ్యవసాయ డ్రోన్ స్ప్రే ఆవిష్కరణకుగాను ఇంటింటి ఇన్నోవేటర్ అవార్డును పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ వారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంపించగా ఆదివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, నాయకులు బీరెల్లి సతీష్‌రెడ్డి, తరిసైదులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

హాలియా : కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలో నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు మహాధర్నా కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గుర్రంపోడు : మండలంలోని వట్టికోడు గ్రామ శివారులో ఆదివారం పేకాట ఆడుతున్న సమాచారం రాగా పోలీసు సిబ్బందితో వెళ్లి మూడు ముక్కలాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పసుపులేటి మధు తెలిపారు. చండూరుకు చెందిన దోమల కృష్ణయ్య, కలగోని మల్లేష్, కల్లెట్ల నాగరాజు , బొడ్డుపల్లి రామలింగంపై కేసు నమోదు చేసి రూ.15వేల నగదు, రెండు బైకులు సీజ్ చేసినట్లు తెలిపారు.

ఓటు వజ్రాయుధంలాంటిది

అడవిదేవులపల్లి : ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిదని, ఆ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్యాం, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర దినోత్సవం

గణతంత్రం దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిపబ్లిక్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి.

- సాక్షి, నెట్‌వర్క్


మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


హాలియా : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ రామదుర్గారెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు.


నాగార్జున సాగర్ : నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద..


దేవరకొండ : క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్


మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ టౌన్ : జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు


దేవరకొండ : మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ సుదర్శన్


దేవరకొండ : మున్సిపల్ కార్యాలయంలో..


డిండి : తహసీల్దార్ కార్యాలయలో..


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


చింతపల్లి : పతాకం ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


పెద్దవూర : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మిర్యాలగూడ : బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో..


మిర్యాలగూడ : దామరచర్లలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


వేములపల్లి : తహసీల్దార్ కార్యాలయంపై..


దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..


హాలియా : బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయం వద్ద..


మిర్యాలగూడ అర్బన్ : డీఎస్పీ కార్యాలంలో..


పెద్దవూర : తహసీల్దార్ కార్యాలయంలో..


మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ శాఖ కార్యాలయంలో..


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దఅడిశర్లపల్లి : వివేకానంద యూత్ ఆధ్వర్యంలో..


గుర్రంపోడు : పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో ..


త్రిపురారంలో తహసీల్దార్ కార్యాలయంలో..


నాగార్జునసాగర్ : సాగర్‌డ్యాంపై జెండా ఎగుర వేస్తున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దరిచేరుతాయని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో నిర్వహించిన రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల ఎంపిక పథకాల పంపిణీని ఆయన ప్రారంభించి అర్హులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. రైతుభరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న రూ.10లను రూ.12వేలకు పెంచినట్లు గుర్తు చేశారు. దేశంలో మొదటి సారిగా భూమి లేని ఉపాధిహామి రైతు కూలీలకు రూ.12వేలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ డానియల్, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, సురేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, గౌతమిరాంసింగ్, పాండు, సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ పథకాలు అందజేస్తాం

కొండమల్లేపల్లి : అర్హులందరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయనున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రజాపాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలకు సంబంధించి మండలంలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, సిరాజ్ ఖాన్, రేఖశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, వేనమన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని నెల్వాల పల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే బాలునాయక్ మంజూరు పత్రాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, ఆర్డీఓ రమణా రెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్‌కుమార్ ఉన్నారు.


దేవరకొండ : అర్హులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికే అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని టి.గౌరారం గ్రామంలోని సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, ఎంపీడీవో వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కొండమల్లేపల్లి : కల్యాణ లక్ష్మి పేదింటి ఆడ బిడ్డల కువరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటిచైర్మన్ జమున మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, సిరాజ్ ఖాన్, వేమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ అందజేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని డీఆర్‌డీఓ అడిషినల్ పీడీ, మండల ప్రత్యేక అధికారి శారద అన్నారు. ఆదివారం మండలంలోని నాయకునితండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను అందించారు.

త్రిపురారం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలను నిడమనూరు మండలంలోని తుమ్మడం, త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హత ఉండి ఎంపికైన లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు.

హాలియా : రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా వంటి నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం అనుముల మండలంలోని కొరివేనిగూడెంలో అనుముల మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు.

పెద్దవూర : సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పెద్దవూరలో నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పెద్దవూర : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పదహారేళ్ల తర్వాత ఒకే వేదికపై లుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. అనంతరం నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి హెచ్ఎం కూన్‌రెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యాయులు రామాంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మునిరెడ్డి, సాలోమీ, శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శంకరాచారి, నరేందర్, విద్యార్థులు రాజుయాదవ్, రాజునాయక్, వినోద్‌నాయక్, శోభన్‌బాబు, మునిలాల్, స్వాతి, నాగలక్ష్మి, శ్రావణి, విజయ, సరస్వతి, లక్ష్మణ్, అఖిల్ పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితోనే గ్రామపాలన

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా ఆదివారం దామరచర్ల మండలంలో రాజగట్టు గ్రామంలో లబ్ధిదారులకు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందచేసి మాట్లాడారు కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, ఎంపీడీఓ మూర్తి, తహసీల్దార్ జవహర్‌లాల్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు గాను ప్రొసిడింగ్స్ పత్రాలు అందజేవారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

వేములపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పాలనకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాలను అందజేసి మాట్లాడారు. మాట్లాడారు. గ్రామంలో మొత్తం 46 మందికి రేషన్‌కార్డులు, 136 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 21 మందికి ఆత్మీయ భరోసా అందించామని, కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రాములుయాదవ్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ శారదాదేవి, డీటీ కోటేశ్వరి, ఎంఏఓ కిశోర్‌నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ : రాజగట్టు గ్రామంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మాడుగులపల్లిలో..

అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వంగా నూతనంగా అమలు చేస్తున్న పథకాలను ఆదివారం మాడుగులపల్లి మండలంలో దాచారం గ్రామంలోని లబ్ధిదారులకు ఆయా పథకాల ప్రొసీడింగ్ పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ తిరుమలస్వామి, ఎంపీఓ సంగీత, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ శివరాంకుమార్, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్స్‌లను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలో రైతు భరోసా కింద 777 మందికి, ఇందిరమ్మ అత్మీయ భరోసా కింద 34 మందికి, రేషన్‌కార్డులు 192 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 236 మందికి ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఇన్‌చార్జ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మోసిన్ బిన్ అహ్మద్, ఆర్‌ఐ శ్యాం, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.